జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 28 | డిసెంబర్ | 2025 | పేజీలు : 5




- 252 జీవో సవరణ కోరుతూ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా
- రెండు కార్డుల విధానానికి వ్యతిరేకంగా టీయుడబ్ల్యూజే నిరసన
- అక్రిడేషన్ కోతపై ప్రభుత్వాన్ని నిలదీసిన జర్నలిస్టులు
- అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్
- జీవో సవరణ, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు జారీ చేయాలంటూ వినతిపత్రం



# గళమెత్తిన కలం....
## 252 జీవోపై జర్నలిస్టుల ఆగ్రహం

**కొత్తగూడెం (కలెక్టరేట్), డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :** ప్రజాపాలన పేరుతో జర్నలిస్టులపై ఎందుకీ కక్ష..? హక్కుగా రావాల్సిన అక్రిడేషన్ కార్డుల్లో కోత ఎందుకు..? రెండు కార్డుల విధానం ద్వారా జర్నలిస్టులను ఎందుకు విభజిస్తున్నారు..? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్టులు సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను చీల్చే విధంగా ఉన్న 252 జీవోను వెంటనే సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యూజే–టీజేఎఫ్ హెచ్143) ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవి మాట్లాడుతూ.. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో పూర్తిగా అసంతృప్తికరంగా ఉందన్నారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న విధానాలను పక్కన పెట్టి, జర్నలిస్టులను విభజించేలా రెండు కార్డుల విధానాన్ని తీసుకురావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. జర్నలిస్టులను చీల్చి పాలించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందా అంటూ అసహనం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు ఎందుకు పెడతారు..? ప్రజాపాలనలో

మిగతా 2 లో...



# కొండరెడ్ల గ్రామాలకు అభివృద్ధి వెలుగు

- పూసుకుంటను మోడల్ పర్యాటక గ్రామంగా తీర్చిదిద్దుతాం- మంత్రి తుమ్మల
- మారుమూల గిరిజన గ్రామాల్లో విద్య–వైద్యం–ఉపాధికి ప్రాధాన్యం
- 30 కోట్ల రూపాయలతో రోడ్లు, శాశ్వత నిర్మాణాలు

**దమ్మపేట, డిసెంబర్ 27,(ప్రజా జ్యోతి):** మారుమూల అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజన కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఐటీడీఏ ఆధ్వర్యంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో నెలవారీ మాస్టర్ ప్లాన్ రూపొందించి శాశ్వత నిర్మాణాలు

మిగతా 2 లో...

సింగరేణి భవన్‌లో నిర్వహించిన ఐఎన్‌టీయూసీ సమావేశంలో యాజమాన్య స్థాయి సీట్లో కూర్చున్న యూనియన్ నేతలు.



2 లో..

# ఐఎన్ టీయూసీ కబ్జాలో..
# సింగరేణి భవన్!?

- సీఎండీ సీట్లో యూనియన్ నేత..
- 136 ఏళ్ల చరిత్రకు సిగ్గుచేటు
- ప్రభుత్వ ఆస్తిపై పార్టీ అనుబంధ యూనియన్ ఆధిపత్యం
- సింగరేణి పరిపాలన ఎవరి చేతుల్లో ఉంది?
- పూర్తి స్థాయి సీఎండీ లేని వేళ యూనియన్ రాజ్యం?
- యాజమాన్య శూన్యతను ఆసరాగా చేసుకున్న రాజకీయ జోక్యం
- ఎన్నో ఏళ్ల సంస్థలో తొలిసారి ఇలా...
- మౌన అంగీకారం తెలిపిన డైరెక్టర్ (పా)..?

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

"ఇల్లు యజమాని లేకపోతే... తాళాలు పట్టుకున్నవాడే రాజవుతాడు" అన్న సామెత ఇప్పుడు సింగరేణి పరిస్థితికి అచ్చంగా సరిపోతుందని కార్మిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సంస్థకు పూర్తిస్థాయి సీఎండీ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని అధికార పార్టీకి అనుబంధమైన ట్రేడ్ యూనియన్ నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ రాజకీయ ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలకు శాశ్వత వేదికగా మారిందా అన్న ప్రశ్న సింగరేణి కార్మికుల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది.

## గళమెత్తిన కలం... 252 జీవోపై జర్నలిస్టుల ఆగ్రహం



(మొదటి పేజీ తరువాయి...)

భాగస్వాములైన పాత్రికేయులనే పగబడతారా..? అంటూ వారు మండిపడ్డారు. జర్నలిస్టుల కుటుంబాలే ప్రభుత్వానికి భారంగా మారాయా..? అక్రిడేషన్ కార్డుల కోతతో ప్రభుత్వానికి మిగిలే కోట్లు ఎన్ని..? అని ప్రశ్నించారు. పొమ్మన లేక జర్నలిజానికి పొగ పెడతారా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టుల గుర్తింపునే ఇప్పుడు రద్దు చేయాలనుకుంటున్నారా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు సాధించేవరకు ఆందోళన కొనసాగిస్తామని, 252 జీవోను తప్పనిసరిగా సవరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగిందని యూనియన్ నాయకులు గుర్తు చేశారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక తోడ్పాటు అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో అర్హులైన జర్నలిస్టులకు పెద్ద ఎత్తున అక్రిడేషన్ కార్డులు జారీ చేయించిన ఘనత కూడా ఆయనకే చెందుతుందని తెలిపారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, టెంజు కార్యదర్శి శ్రీహరి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, జిల్లా కమిటీ, కార్యవర్గ సభ్యులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కొండరెడ్ల గ్రామాలకు అభివృద్ధి వెలుగు





(మొదటి పేజీ తరువాయి...)

చేపడతామని, పూసుకుంట గ్రామాన్ని మోడల్ గ్రామంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. కొండరెడ్లతో పాటు ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న గుత్తి కోయ కుటుంబాలకు కూడా విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. గ్రామంలో సబ్ సెంటర్, అంగనవాడి భవనం, పాఠశాల భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఐదో తరగతి పైగా చదివే విద్యార్థులను సమీపంలోని గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. వ్యవసాయం చేస్తున్న రైతుల భూముల వివరాలు సేకరించి, చిన్న పిల్లలకు హెల్త్ కార్డులు, జీవన బీమా కల్పించాలని, మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. జామాయిల్ చెట్ల స్థానంలో పామాయిల్ సాగు చేపట్టి, అంతర్ పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకుని ఆదాయం పెంపొందించుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఏప్రిల్ నాటికి రోడ్డు సౌకర్యం, సబ్ సెంటర్, గ్రామ పంచాయతీ భవనం, పామాయిల్ సాగు కుటుంబాలకు బోరు–సోలార్ విద్యుత్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు.కొండరెడ్ల గ్రామాల్లో కాజ్ వేలు, చెక్ డ్యామ్ లు, రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోనే కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పించిందని, 237 కుటుంబాలకు వందశాతం ఇళ్లను అందించామని తెలిపారు. పూసుకుంట గ్రామంలో 21 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మిగతా గ్రామాల్లో కూడా ఏప్రిల్ నాటికి ఇళ్ల పంపిణీ పూర్తి చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, కొండరెడ్ల కుటుంబాల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి గ్రామపంచాయతీల్లో ప్రదర్శించాలని సూచించారు. వ్యవసాయం తో పాటు హార్టికల్చర్, సెరికల్చర్, పట్టు పురుగుల పెంపకం, కోళ్ల, మేకల ఫారాల ద్వారా ఉపాధి పొందవచ్చని తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ, పూసుకుంట గ్రామాన్ని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయడానికి విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం 18 మంది కొండరెడ్ల రైతులకు 75 ఎకరాలలో పామాయిల్ మొక్కలు నాటారు. జన్మన్ పథకం కింద రూ.1.05 కోట్ల విలువైన ఇళ్ల అర్హత పత్రాలు పంపిణీ చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. కరెంటు మోటార్లు, వ్యవసాయ యంత్రాలు, ఫ్లోర్ మిల్స్, మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలు మంత్రివర్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, ఐటీడీఏ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐఎన్ టీయూసీ కబ్జాలో.. సింగరేణి భవన్!?

- సీఎండీ సీట్లో యూనియన్ నేత..
- 136 ఏళ్ల చరిత్రకు సిగ్గుచేటు
- ప్రభుత్వ ఆస్తిపై పార్టీ అనుబంధ యూనియన్ ఆధిపత్యం
- సింగరేణి పరిపాలన ఎవరి చేతుల్లో ఉంది?
- పూర్తి స్థాయి సీఎండీ లేని వేళ యూనియన్ రాజ్యం?
- యాజమాన్య శూన్యతను ఆసరాగా చేసుకున్న రాజకీయ జోక్యం
- ఎన్నో ఏళ్ల సంస్థలో తొలిసారి ఇలా...
- మౌన అంగీకారం తెలిపిన డైరెక్టర్ (పా)..?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:** "ఇల్లు యజమాని లేకపోతే... తాళాలు పట్టుకున్నవాడే రాజవుతాడు" అన్న సామెత ఇప్పుడు సింగరేణి పరిస్థితికి అచ్చంగా సరిపోతుందని కార్మిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సంస్థకు పూర్తిస్థాయి సీఎండీ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని అధికార పార్టీకి అనుబంధమైన ట్రేడ్ యూనియన్ నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ రాజకీయ ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలకు శాశ్వత వేదికగా మారిందా అన్న ప్రశ్న సింగరేణి కార్మికుల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. శనివారం సింగరేణి భవన్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఐఎన్ టీయూసీ నేతలు ఒక అధికారిక సమావేశాన్ని ఏర్పాటు చేయగా, ఆ సమావేశంలో యాజమాన్య పైస్థాయి అధికారి కూర్చోవాల్సిన సీటులోనే ఐఎన్ టీయూసీ నేత బి. జనక్ ప్రసాద్ కూర్చుని కార్యక్రమానికి బాధ్యత వహించడం సింగరేణి 136 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ చూడని పరిణామమని కార్మికులు పేర్కొంటున్నారు. ఇది కేవలం మర్యాదల ఉల్లంఘన కాదని, యాజమాన్య అధికారానికి మరియు సంస్థ గౌరవానికి జరిగిన బహిరంగ అవమానమని వారు భావిస్తూ, "సింగరేణి పరిపాలన చివరకు ఎవరి చేతుల్లో ఉంది?" అన్న ప్రశ్నను మరింత గట్టిగా ముందుకు తెస్తున్నారు. అయితే ప్రస్తుతం జరిగిన ఈ సమావేశం ఒక్కటే కాదని, అంతకు ముందూ నుండి కొనసాగుతున్న ఈ అనఘం అనునిత్య కార్యకలాపాలు కూడా సంస్థ పరిపాలనా పరిమితులపై పెద్ద ప్రశ్నార్థకంగా మారాయని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఐఎన్ టీయూసీ నేత బి. జనక్ ప్రసాద్ అనునిత్యం సింగరేణి భవన్ లోనే తిష్ట వేసి అక్కడి నుంచే కార్యకర్తలను నిర్వహిస్తూ అధికారులపై పైరవీలు సాగిస్తున్నారని కార్మిక వర్గాల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఒక్కరోజు జరిగిన సమావేశం కాదని, కొందరి ప్రభుత్వ పెద్దల అండదండలతో సంస్థ ప్రధాన భవనాన్ని ఈ నేతలు యూనియన్ కార్యకలాపాల కేంద్రంగా మార్చుకున్నట్టుగా పరిస్థితులు ఉన్నాయని వారు చెబుతున్నారు. వాస్తవానికి సింగరేణి భవన్ సాధారణ యూనియన్ కార్యాలయం కాదు. సీఎండీ, డైరెక్టర్లు, జీఎం స్థాయి కీలక సమావేశాలు జరిగే అత్యున్నత పరిపాలనా కేంద్రం. అలాంటి భవనంలో యాజమాన్య ప్రతినిధులు లేకుండానే రాజకీయ పార్టీకి అనుబంధమైన ట్రేడ్ యూనియన్ సమావేశాలు జరగడం ఎలా సాధ్యమైందన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న. అసలు దీనికి ఎవరు అనుమతి ఇచ్చారు? ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? అన్న అంశాలపై ఇప్పటివరకు అధికారిక స్పష్టత లేకపోవడం ఈ అనుమానాలను మరింత పెంచుతోంది. ఈ ఆనాదికరిక సమావేశానికి ఓ సింగరేణి భవన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చేయూత ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారాన్ని మరింత తీవ్రంగా మార్చింది తాజా సమీక్షా సమావేశాల సమయంలో చోటుచేసుకున్న ఘటన. సాధారణంగా సంస్థ సీఎండీ కూర్చునే ప్రధాన సీటులోనే ఒక ట్రేడ్ యూనియన్ నేత కూర్చోవడం సింగరేణి 136 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ చూడని పరిణామమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఒక కుర్చీ విషయం కాదని, యాజమాన్య అధికారానికి, సంస్థ గౌరవానికి జరిగిన బహిరంగ అవమానమని వారు భావిస్తున్నారు. దీంతో "సీఎండీ సీట్లో యూనియన్ నేత కూర్చోవడం అంటే సింగరేణి పరిపాలన ఎవరి చేతుల్లో ఉందో బహిరంగంగా చెప్పినట్టే" అన్న వ్యాఖ్యలు కార్మిక వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇందులో ఇంకా ఆందోళన కలిగిస్తున్న అంశం ఏమిటంటే, ఈ సమావేశాల్లో యాజమాన్యం సమీక్ష నిర్వహించినట్టే వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారంపై ఆదేశాల మాదిరిగా ఒక అధికారిక ప్రకటనను కూడా విడుదల చేయడం. వాస్తవానికి ఈ సంఘం ప్రస్తుతం గుర్తింపు సంఘం కాదు, కేవలం ప్రాతినిధ్య సంఘం మాత్రమే. అయినప్పటికీ గుర్తింపు పొందిన యూనియన్లకే లభించే వేదికలు, అధికారిక హంగులు వీరికి ఎలా దక్కాయన్న ప్రశ్న కార్మికుల్లో బలంగా వినిపిస్తోంది. దీనికితోడు ఇదే సమయంలో ఈ మొత్తం తతంగం జరుగుతున్న వేళ సింగరేణి డైరెక్టర్ (పా)గా ఉన్న ఐఏఎస్ అధికారి గౌతమ్ పోట్రు కూడా సింగరేణి భవన్ లోనే ఉండటం ఈ వ్యవహారానికి మౌన అంగీకారమా అన్న అనుమానాలను పెంచుతోంది. పరిపాలనా క్రమశిక్షణను కాపాడాల్సిన స్థాయిలో ఉన్న అధికారి సమక్షంలోనే ఈ పరిస్థితులు కొనసాగడం, ప్రభుత్వ రంగ సంస్థలో అధికార హద్దులు చెరిగిపోతున్నాయన్న భావనకు బలం ఇస్తోందని కార్మిక వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఈ సమావేశాలకు, అనునిత్య కార్యకలాపాలకు అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరో ప్రభుత్వం తేల్చాల్సిన అవసరం ఉందని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా సింగరేణి భవన్ ను రాజకీయ ట్రేడ్ యూనియన్ వేదికగా మార్చినట్లయితే, సంబంధిత అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు కోరుతున్నారు. ఈ సంఘటనతో సింగరేణి భవన్ ఐఎన్ టీయూసీదా? లేక తెలంగాణ ప్రజల ఆస్తియా? ఈ ప్రశ్నకు ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పష్టత ఇవ్వకపోతే, "ఐఎన్ టీయూసీ కబ్జాలో సింగరేణి భవన్" అన్న ఆరోపణ సింగరేణి చరిత్రలో ప్రమాదకరమైన మలుపుగా మిగిలే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని విశ్లేషకులు అంటున్నారు.

## ఈ ఘటన ప్రభుత్వ వైఖరినే బయటపెడుతోంది

### — హెచ్ ఎంఎస్



హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్

ఈ అంశంపై హెచ్ ఎంఎస్ యూనియన్ నేత అరియాజ్ అహ్మద్ తీవ్రంగా స్పందించారు. సీఎండీ స్థాయి సమీక్ష సమావేశాలు జరిగే మీటింగ్ హాలులో ఒక యూనియన్ నేతలకు అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలో ఎప్పుడూ లేని పరిణామమని ఆయన అన్నారు. "ఇది కేవలం ఒక సమావేశం కాదు. ఇది యాజమాన్య అధికారులను బహిరంగంగా అవమానించిన చర్య. దీనికి అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరో తక్షణమే గుర్తించి సస్పెండ్ చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఇలాంటి రాజకీయ జోక్యాన్ని సహించలేం" అని స్పష్టం చేశారు. ఇది ఒక్క యూనియన్ కు మాత్రమే ఇచ్చిన ప్రత్యేక వెసులుబాటా? లేక రేపు మిగతా యూనియన్లకు కూడా ఇలాంటి అవకాశం ఇస్తారా? అని అరియాజ్ అహ్మద్ ప్రశ్నించారు. "ప్రభుత్వ రంగ సంస్థల్లో పరిపాలన ఉండాలా? లేక పార్టీ అనుబంధ నేతల ఇష్టారాజ్యమేనా? అన్నది ఇప్పుడు కార్మికులకు స్పష్టంగా అర్థమవుతోంది. ఈ ధోరణి ప్రమాదకరం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, సింగరేణిలో యాజమాన్య గౌరవాన్ని పునరుద్ధరించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

# నల్లతామర నివారణకు సేంద్రీయ మందు థ్రిప్స్ క్లియర్



**పినపాక,డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** భూసారం పెంచేందుకు,నేల తల్లిని కాపాడుకునేందుకు రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సూచిస్తున్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు మార్కెట్ లో అధిక ధరలు ఉండడంతో రైతులు మంచి లాభాలు పొందవచ్చు.ముఖ్యంగా మిర్చి,పత్తి పంట సాగులో ప్రధాన శత్రువుగా మారిన నల్ల తామర పురుగు నివారణకు సేంద్రియ మందు థ్రిప్స్ క్లియర్ పిచికారితో అడ్డుకట్ట వేయవచ్చని థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు కనుగొన్న జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డా.పాపతోటి నరేంద్ర కుమార్ తెలిపారు. శనివారం పినపాక మండలం లోని దుగినేపల్లి,వీరాపురం గ్రామాల లోని మిరప పంట క్షేత్రాలను సందర్శించారు.ఈ క్రమంలో మిరప పంటలో నల్లతామర పురుగు,ఎర్రతామర పురుగు నివారణకు థ్రిప్స్ క్లియర్ పిచికారి చేసిన రైతుల అనుభవాలు తెలుసుకు న్నారు.థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు వాడకంతో మిరప పంటలు నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు ఉధృతి తగ్గిందని రైతులు డాక్టర్ గాజుల ప్రభాకర్,డా.పాపతోటి నరేం ద్ర కుమార్ కి రైతులు తెలిపారు. మిరప పంటలో నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు ఈ మందు మెరుగ్గా పనిచేస్తుందని రైతులు తెలిపారు.

**థ్రిప్స్ క్లియర్ ఆర్గానిక్ మందు పిచికారితో తామర పురుగులు అంతం.**

మిరప పంటలో వచ్చిన నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డాక్టర్ పాపతోటి నరేంద్ర కుమార్ కనుగొన్న థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు పిచికారితో తామర పురుగులు నివారించ బ డుతున్నాయ ని, దీనితో పంట దిగుబడి అధికంగా ఉంది.మిరప తోట ఎటువంటి ముడత లేకుండా ఆరోగ్యకరమైన ఎదుగుదలతో మంచిగా ఉందని దుగినేపల్లి గ్రామానికి చెందిన రైతులు సాయిని. సమ్మయ్య, అండెం నాగిరెడ్డి,పూజారి. సీతారామ య్య, పూజారి. ఆ దినారాయణ థ్రిప్స్ క్లియర్ సేంద్రీయ మందు పనితనాన్ని తెలిపారు.

**థ్రిప్స్ క్లియర్ ఆవిష్కర్తలు.**
**సైంటిస్ట్ గాజుల ప్రభాకర్.**
**సైంటిస్ట్ పాపతోటి నరేంద్ర కుమార్.**

మనదేశంలో మిర్చి, పత్తి, మామిడి, ద్రాక్ష, కూరగాయ పంటకు నల్ల తామర అపార నష్టాన్ని కలిగిస్తోంది. పంటలు పూత దశలో ఉన్నప్పుడు ఇది వ్యాపిస్తోంది.పూత రాలిపోతూ మొక్క నల్లగా మారుతుంది.ఈ ప్రభావం కాత పైన పడుతోంది. చాలాసార్లు పంటలో 50 శాతం పైగా నష్టపోవాల్సి వస్తోంది.దీని నివారణకు సరైన మందు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.హైదరాబాద్ లోని తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంలోని అగ్రహ బ్లో జీపీ అవెన్స్ అనే అంకుర సంస్థ వారు థ్రిప్ క్లియర్ రూపొందించాము.ఇది తొలి సేంద్రియ నల్లతామర నాశిని.లీటరు నీటికి ఐదు నుంచి ఆరు మిల్లీలీటర్ల థ్రిప్స్ క్లియర్ మందును కలిపి పిచికారి చేస్తే నల్ల తామర పురుగును,ఎర్ర తామర పురుగును నివారించవచ్చు.దీనితో పంట చేను కూడా మంచి ఎదుగుదలతో ఉంటుంది.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **హాజరుకానున్న ఎమ్మెల్యే పాయం**




**పిన పాక , డిసెంబ ర్ 27 (ప్రజాజ్యోతి):** భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం తెలియజేశారు. శనివారం సాయంత్రం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేస్తారని తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పిడి నిరసన కార్యక్రమం,ర్యాలీ లో ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. కావున కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులకు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడుగుల లక్ష్మా రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొండేరు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మంత్రిని కలిసిన దండు సారయ్య



**ఇల్లందు, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను శనివారం శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జనసేన పార్టీ స్థాపించిన పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో అద్భుత విజయాలు సాధించాలని గత కొన్ని ఏళ్లుగా అస్సాం రాష్ట్రంలోని శ్రీ కామాక్య అమ్మ వారిని కొన్ని ఏళ్లుగా వేడుకొని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. పలు దఫాలుగా జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు ప్రయత్నించానని పేర్కొన్నారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. స్పందించిన మంత్రి కందుల దుర్గేష్ త్వరలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసేలా చూస్తానని భరోసా ఇచ్చారని దండు సారయ్య తెలిపారు.

## ఇంఫార్మర్ నెపంతో గ్రామస్తుని హత్య



**చర్ల, డిసెంబర్ 27:(ప్రజా జ్యోతి):**ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని పామెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి నక్సలైట్లు ఒక యువకుడిని పదునైన ఆయుధంతో చంపారు. మృతుడిని జోగా కుమారుడు 22 ఏళ్ల పూనమ్ బుధ్రాగా గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, నక్సలైట్లు అతన్ని పోలీసు ఇన్ఫార్మర్‌గా అనుమానించి అతనిని లక్ష్యంగా చేసుకున్నారు అని ఈ సంఘటన డిసెంబర్ 26వ తేదీ రాత్రి 10 గంటల ప్రాంతంలో జరిగిందని చెబుతున్నారు. మూలాల ప్రకారం ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బాధితుడి ఇంట్లోకి ప్రవేశించి అతని నోటిలో గుడ్డను కుక్కి , ఆపై గొడ్డలితో కొట్టి చంపారు. సంఘటన తర్వాత దాడి చేసిన వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారు. సంఘటన జరిగిన సమయంలో కుటుంబంలోని ఇతర సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు.పూనమ్ బుధ్రా గతంలో లొంగిపోయి కొంతకాలంగా తన గ్రామంలో నివసిస్తున్నట్లు సమాచారం అందుతోంది. అందుకే అతను ఇన్ఫార్మర్‌గా అనుమానిస్తున్నారు అని అయితే ఈ విషయాన్ని అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించ లేదు. హత్య గురించి సమాచారం అందిన వెంటనే పమేడ్ పోలీస్ స్టేషన్ భద్రతా దళాలు వెంటనే గ్రామానికి బయలుదేరాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించి అవసరమైన చట్టపరమైన చర్యలను ప్రారంభించారు. నిందితుడి కోసం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కూడా జరుగుతున్నాయి.ఈ సంఘటన తర్వాత గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. సంఘటన ధృవీకరించబడిన తర్వాత వివరణాత్మక సమాచారాన్ని విడిగా విడుదల చేస్తామని పోలీసు అధికారులు చెబుతున్నారు. శాంతిభద్రతలను కాపాడటానికి ఈ ప్రాంతంలో భద్రతను పెంచారు.

## క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం : ఎమ్మెల్యే జారె

- **అన్ని మతాలను సమానంగా గౌరవించే సంస్కృతి తెలంగాణ ప్రత్యేకత**
- **దమ్మపేట పంచాయతీ నూతన పాలకవర్గానికి సన్మానం**



**దమ్మపేట, (ప్రజాజ్యోతి) 27 డిసెంబర్:** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు శనివారం దమ్మపేట మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవిస్తూ, ఐక్యతతో జీవించాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంద ని, ముఖ్యంగా క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే జారె తెలిపారు.ఈ సందర్భంగా మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో దమ్మపేట గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ప్రజలకు సేవ చేసే బాధ్యతతో పంచాయతీ పాలకవర్గం పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, తుమ్మా రాంబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసు మణి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వాసం రాణి, దమ్మపేట ఇన్‌చార్జ్ తహసీల్దార్ వా ణి, అశ్వారావుపేట తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో అప్పారావు, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు స భ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, పసుమర్తి కుసుమాంబ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్తులూరి వెంకటరామారావు, పగడాల రాం బాబు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టులు, గోపి, చవ్వా పోలయ్య, రొయ్యల కుమా ర్, దేవయ్య, గట్ల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, వనమాల శ్రీనివాస రావు, మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహనంలో తరలిస్తున్న 5.3 కిలోల ఎండు గంజాయి పట్టివేత

**భద్రాచలం, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి :**భద్రాచలంలోని రవాణా తనిఖీ కేంద్రం వద్ద శనివారం జిల్లా మద్యం నిషేధం నియంత్రణ శాఖ అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారులో అక్రమంగా తరలిస్తున్న 5.3 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు.అనుమానాస్పదంగా వస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక కారును ఆపి తనిఖీ చేయగా, అందులో ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో వాహనంలో ప్రయాణిస్తున్న ఒడిశా రాష్ట్రం మల్కనగిరి జిల్లాకు చెందిన శిబ్ శంకర్ సర్దార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి కారు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం మద్యం నిషేధం నియంత్రణ శాఖ కార్యాలయానికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

## తెలంగాణ టీన్ ఇండియా అవార్డు అందుకున్న ప్రీతి యాదవ్‌ను ఘనంగా సత్కరించిన స్కూల్ యాజమాన్యం



**భద్రాచలం, డిసెంబర్ 27 ,ప్రజాజ్యోతి :**తెలంగాణ టీన్ ఇండియా అవార్డు అందుకున్న ప్రీతి యాదవ్‌ను భద్రాచలంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నిర్వాహకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె చూపిన ప్రతిబను వారు కొనియాడారు. ఆమె సాధించిన ఈ ఘనత ద్వారా పాఠశాలకు, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రీతి యాదవ్ కృషి, నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య యాజమాన్యం, ఏజీఎం, కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్, ఇన్చార్జీలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## బలరామావతారంలో భద్రాద్రి రామయ్య





**భద్రాచలం, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా రామాలయంలో బలరామావతారంలో అలం కరించిన స్వామివారిని భక్తుల సందర్శనార్థం కాసేపు బేడా మండపంలో వేంచేపు చేశారు. అనంతరం భద్రాచలం లారీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాజాభజంత్రీలు, కోలాటాల నడుమ మిథిలా స్టేడియంలోని వేదికపైకి తీసుకొచ్చి కొలువుదీర్చారు. అర్చకులు స్వామి వారికి నైవేద్యం హారతి సమర్పించాక, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. తిరువీధి సేవ అనంతరం స్వామివారిని తిరిగి ఆలయానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవానీరామకృష్ణ పాల్గొన్నారు. నేడు స్వామి వారు శ్రీకృష్ణ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## కిన్నెరసాని గోల్డెన్ జూబ్లీ వేడుకకు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):** ఈ రోజు జరిగే కిన్నెరసానిలో జరగనున్న గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పూర్వ విద్యార్థుల ప్రధాన నిర్వహణ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి,రేపటి గోల్డెన్ జూబ్లీ కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రధాన నిర్వహణ కమిటీ సభ్యులు తేజవత్ మోహన్ నాయక్,తావురియ నాయక్,వి.హాథిరామ్ నాయక్,పూనం రాంబాబు,వాసం రామకృష్ణ దొర,చిట్టిబోతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.కిన్నెరసాని ప్రాంతంలో జరగనున్న ఈ స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు.

## దళ్ సింగ్, లక్కినేనిలను అభినందించిన కేటీఆర్

**టేకులపల్లి,డిసెంబర్27,ప్రజాజ్యోతి:** ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు భూక్యా దళ్ సింగ్ నాయక్, టేకులపల్లి సొసైటీ మాజీ చైర్మన్ లక్కినేని సురేందర్ లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు.శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన కేటీఆర్ కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరిచయం చేశారు. ఈ సందర్భంగా దళ్ సింగ్, సురేందర్ లు భద్రాచల రామాలయం నుంచి ప్రత్యేకంగా తెచ్చిన స్వామి వారి శాలువ,లడ్డు ప్రసాదాన్ని కేటీఆర్ కు అందజేశారు. అనంతరం కేటీఆర్ ఇరువురు నేతలను అభినందిస్తూ మీ చేరిక బీఆర్ఎస్ కు మరింత బలం చేకూర్చిందని,రాబోయే రోజుల్లో ఇల్లందు నియోజక వర్గంలో బీఆర్ఎస్ ను తిరుగు లేని శక్తిగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈకార్యక్రమం లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సంప్రదాయాలతో గిరిజనులను ఆకట్టుకుంటున్న మ్యూజియం

- **భద్రాచలం దివ్య హైస్కూల్ ప్రిన్సిపాల్ కెవి రమణ, ఏ భారతిల వెల్లడి**



**భద్రాచలం, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి :** గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పాతకాలపు వస్తువులను గిరిజన మ్యూజియంలో పొందుపరచడంతో విద్యార్థినీ విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండడంతో పాటు పాతకాలపు గిరిజనుల ఆచార వ్యవహారాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని భద్రాచలం దివ్య హైస్కూల్ ప్రిన్సిపాల్ కెవి రమణ, ఏ భారతి అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను భద్రాచలం దివ్య హైస్కూల్ ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలు 170 మంది మరియు 08 మంది ఉపాధ్యాయునీలు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించి చిన్నపిల్లలు సరదాగా మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడాస్థలంలో ఆటలు ఆడుకున్న అనంతరం ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాలబాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాల, కళాశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థిని, విద్యార్థులకు ఆటవిడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష మరియు గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను పి ఓ రాహుల్ నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అలాగే మ్యూజియం ప్రాంగణంలో చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన బోటింగ్ పాయింట్, సెల్ఫీ పాయింటు, పాతకాలపు ఇండ్లు చూడముచ్చటగా ఉన్నాయని, చిన్నపిల్లల కోసం ఏర్పాటుచేసిన క్రీడాస్థలం చాలా బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు విజయలక్ష్మి, భారతి, రహమాన్, కాసిం, నరేష్, విజయరామ్, మ్యూజియం నిర్వహకులు వీరాస్వామి, మాధవి, చలపతిరావు మరియు విద్యార్థినీ విద్యార్థులు, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డుని మరోసారి నిర్వహించాలి

- **సింగరేణి భవన్ లో డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు కలిసిన హరీష్ రావు.**






**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 27 – ప్రజా జ్యోతి:** సింగరేణిలో నవంబర్ నెల 24,25న జరిగిన మెడికల్ బోర్డు మరోసారి నిర వ్రహించాల ని, మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికీ న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మికు సంఘం గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు ని కలిసి విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎప్పుడో 1998లో బందు పెట్టేన తండ్రి కొడుకులు ఉద్యోగాలను 2018 నుండి కేసీఆర్ గారు కారుణ్య నియామకాల పేరుతో తండ్రుల ఉద్యోగాలు పిల్లలకి దాదాపు 15000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కానీ రెండు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల ముందు కార్మికుల ముందుకు కాంగ్రెస్ పార్టీ వారు వచ్చి కెసిఆర్ గారు నెలకొక బోర్డు పెడితే మేము రెండు బోర్డు లు నిర్వహిస్తామని 250 గజాల స్థలం ఇప్పిస్తామని, 30 లక్షలు వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని పెర్క్స్ మీద ఇన్కంటాక్స్ రద్దు చేపిస్తామని ఇవేగాక అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత రికగ్నైజేషన్లు, రీప్రజెంటేషన్ ఏఐటియుసి, ఐఎన్టీయూసీ యూనియన్స్ మెడికల్ బోర్డును పోగొట్టే ప్రయత్నం చేస్తుందని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కార్మికులు ఎటు పోయినా ఎటువంటి ఇబ్బంది పడ్డ పర్లేదు అని తమ సొంత ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాయని అన్నారు. వీరి వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, మెడికల్ బోర్డుకు సంబంధించిన బాధితులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి

- **సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహనా కల్పించాలి**
- **త్రీ టౌన్ పోలీస్ స్టేషను తనిఖీ చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్**

**కొత్తగూడెం, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి ):** త్రీ టౌన్ పోలీస్ స్టేషను డిఎస్పీ రెహమాన్ శనివారం సందర్శించారు. ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ డిఎస్పి రెహమాన్ కు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను డిఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని,డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 3టౌన్ సీఐ శివ ప్రసాద్,ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,సిబ్బంది పాల్గొన్నారు.



# ఏరు ఫెస్టివల్‌లో ఫ్లాష్‌మోబ్ నృత్య ప్రదర్శనతో సందడిగా గోదావరి కరకట్ట













**భద్రాచలం, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి :**ఏరు ఫెస్టివల్‌లో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఒకేసారి నిర్వహించిన ఫ్లాష్‌మోబ్ నృత్య ప్రదర్శనతో గోదావరి కరకట్ట ప్రాంగణం ఆటపాటలతో మారుమ్రోగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.శనివారం సాయంత్రం గోదావరి కరకట్ట ప్రాంగణంలో నిర్వహించిన ఏరు ఫెస్టివల్ ఫ్లాష్‌మోబ్ నృత్య ప్రదర్శనను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి చెప్పోత్సవం, వైకుంఠ ద్వార దర్శనం కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల్లోని కళాత్మక సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు నదుల పట్ల అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం నిర్వహించే నదీహారతి కార్యక్రమం ద్వారా నదుల సంరక్షణ, వాటి ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ముఖ్య లక్ష్యమని అన్నారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఈ నెల 22 నుంచి జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇలాంటి వేదికల ద్వారా విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని, వారి మేధాశక్తి, నైపుణ్యాలను ప్రజల ముందు ప్రదర్శించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రేపు నిర్వహించనున్న వేదిక కార్యక్రమాల్లో కూడా చక్కటి ప్రదర్శనలు ఇవ్వాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్, ఏఈ వెంకటేశ్వర్లు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణదొర, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేదమంత్రాలు, శంఖనాదం మధ్య గోదావరి నదికి ఘనంగా హారతి

- “రామ లక్ష్మణ జానకి జై – బోలో హనుమాన్ కి జై” నినాదాలతో మారుమోగిన పరివాహక ప్రాంతం





**భద్రాచలం ,డిసెంబర్ 27,ప్రజాజ్యోతి :**శ్రీరామచంద్రమూర్తి దివ్య సన్నిధానంలో ప్రవహిస్తున్న గోదావరి నది అపారమైన మహిమ కలిగినదని, ఈ నదిలో నిత్యం ఒక కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని పురాణాలు తెలియజేస్తున్నాయని ఆలయ అర్చకులు తెలిపారు. వేదకాలం నుంచే గోదావరి నదిని తల్లి సమానంగా భావిస్తూ, వేదాల్లో నదికి సంబంధించిన అనేక సూక్తులు, ప్రార్థనలు ఉన్నాయని వారు వివరించారు. ‘సూక్తి’ అంటే మంచి మాటలు, కష్టాలు కలగనీయకుండా కాపాడమని తల్లిని ప్రార్థించే భావం అందులో ప్రతిబింబిస్తుందని చెప్పారు.రామాయణ కాలంలో అరణ్యవాసానికి వచ్చిన సమయంలో సీతాదేవి గోదావరి నదిని దేవతగా భావించి, నదిలో లభించే వనరులు మానవ జీవనానికి ఆధారమని పేర్కొన్న సందర్భాలు ఉన్నాయని అర్చకులు గుర్తు చేశారు. మన జీవనానికి ఉపకరించే ప్రకృతి అంశాలను దైవంగా భావించి ఆరాధించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రత్యేకతగా వారు తెలిపారు.ఈ పరంపరలో భాగంగా వేదమంత్రాల ఉచ్ఛారణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, శంఖనాదం మధ్య పుష్పాలు సమర్పిస్తూ గోదావరి నదికి ఘనంగా హారతి నిర్వహించారు. గోదావరి హారతి సందర్భంగా అర్చకులు నది హారతి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు.ఈ సందర్భంగా “రామ లక్ష్మణ జానకి జై – బోలో హనుమాన్ కి జై” అనే జయజయధ్వానాలతో గోదావరి పరివాహక ప్రాంతమంతా మారుమోగి, నది తీర ప్రాంతాలు భక్తి భావంతో ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని గోదావరి తల్లికి భక్తిశ్రద్ధలతో హారతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు, ఇతర అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొని గోదావరి నది హారతి కార్యక్రమాన్ని తిలకించారు.

## అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన



**చర్ల , డిసెంబర్ 27(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో శనివారం తేగడ గ్రామంలో అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామంలో కాగాడాల తో భక్తులు పెద్దలు పిల్లలతో తేగడ గ్రామంలో విఘ్నేశ్వర ఆలయం నుండి పురవీధుల గుండా తిరుగుతూ నగర సంకీర్తన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, యువత, మహిళలు హాజరై భజనలు, కీర్తనలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నగర సంకీర్తన ద్వారా సమాజంలో ఐక్యత, శాంతి, సద్భావన పెంపొందుతాయని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండిహెచ్పీ గ్యాస్ వినియోగదారులకు కేంద్రం స్ట్రిక్ట్ రూల్

- ఓ టీ పీ (డి. ఏ. సి.) చెప్పి గ్యాస్ సిలిండర్ పొందాలి
- హెచ్. పి. గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి** గ్యాస్ సిలిండర్ వాడే వినియోగదారులకు కేంద్రం స్ట్రిక్ట్ రూల్ అమలు చేసింది, కేంద్రం అమలు చేసిన పద్ధతిని ఫాలో కాకపోతే సిలిండర్ డెలివరీ ఇవ్వరనిస్థానిక పౌరసరఫరాల సంస్థ హెచ్పీ గ్యాస్ మేనేజర్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయంతో, సిలిండర్ డెలివరీకి ఓ.టీ.పీ./డి.ఏ.సి. తప్పనిసరి అయిందని ,ఈ నియమాన్ని పాటించకపోతే, మీ బుకింగ్ రద్దు చేసేసి, చెల్లించిన డబ్బు తిరిగి ఇవ్వకపోవచ్చని, ముఖ్యంగా, సబ్సిడీ పొందాలంటే ఈ ప్రక్రియలో ఎట్టి పొరపాటూ చేయకూడదని, 2025 డిసెంబర్ 20 నుంచి దేశవ్యాప్తంగా ఈ నియమాలు అమలులోకి వచ్చిందని, ఇది సరఫరాలో మోసాలను అరికట్టడానికి, పారదర్శకతను పెంచడానికి ఉపయోగపడుతుంది నీ, తెలియజేస్తూ ఓటిపి ఎందుకనే విషయంపై తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలు, దుర్వినియోగాలు జరుగుతున్న కారణంగా ముఖ్యంగా, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పి ఎం యు వై) కింద ఇచ్చే సబ్సిడీలు తప్పించుకోవడం, బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు – ఇలాంటి సమస్యలు తగ్గించాలని కేంద్రం ఈ విధానాన్ని బలోపేతం చేసిందన్నారు, ప్రస్తుతం సిలిండర్ బుక్ చేసిన తర్వాత మీ రిజిస్టర్డ్ మొబైల్‌కు వచ్చే 4-అంకల ఓటీపీని (డీ ఎ సి ) డెలివరీ సిబ్బందికి చెప్పాల్సి ఉంటుందని. వారు తమ యాప్‌లో దాన్ని ఎంటర్ చేసి ధృవీకరిస్తార నీ, ఇది జరిగితేనే సిలిండర్ అందిస్తారని తెలిపారు ,లేకపోతే, డెలివరీ నిలిచిపోతుందని, ఒకవేళ మీరూ ముందే ఆన్లైన్ లో చెల్లింపు చేసినచో మీ చెల్లింపు మొత్తం వృథా అవుతుందన్నారు, అదే విధంగా, ఈ సంవత్సరం నుంచి ఈ-కేవైసీ కూడా తప్పనిసరి నీ, మీ ఆధార్ కార్డ్‌ను లింక్ చేసి, బయోమెట్రిక్ ధృవీకరణ చేయాలని, దీని ద్వారా మీ డేటా సరైనదేనా అని చెక్ చేస్తారని, మీరు ఇంకా చేయకపోతే, ఆన్‌లైన్ బుకింగ్ బ్లాక్ అవుతుందన్నారు, సిలిండర్ బుక్ చేసే సులభమైన మార్గాలు గ్యాస్ సిలిండర్ బుక్ చేయడం ఇప్పుడు చాలా సులభ తరమని మీరు స్మార్ట్‌ఫోన్ వాడుతున్నా, బేసిక్ ఫోన్ వాడుతున్నా – ఏ పద్ధతి అయినా పని చేస్తుందన్నారు ,ముఖ్య గ్యాస్ కంపెనీల వారీగా మిస్డ్ కాల్ నంబర్లు ఈ విధంగా ఉన్నాయని, హిందుస్తాన్ పెట్రోలియం ( హెచ్.పీ గ్యాస్ 94936 02222కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, బుక్ చేసిన వెంటనే మీ మొబైల్‌కు కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంద నీ ,అందులో ఓటీపీ (డి.ఏ.సి. )కూడా ఉంటుందని, డెలివరీ సమయంలో దాన్ని డెలివేరి బాయ్ కు షేర్ చేయాలని తెలిపారు, ఇతర ఆప్షన్లు: వాట్సాప్ (కంపెనీ నంబర్‌కు ‘రిఫిల్’ పంపండి ), mylpg.in వెబ్‌సైట్ లేదా యాప్ ఉపయోగించాలని, అదేవిధం గారాయితీ , _రాష్ట్ర స్కీమ్‌లు – మరిన్ని ప్రయోజనాలు కేంద్రంలో పి ఎం యు వై కింద బిపిఎల్ కుటుంబాలకు 14.2 కేజీ సిలిండర్‌కు 300 రూపాయల సబ్సిడీ ఇస్తుండగా సంవత్సరానికి 9 రిఫిల్స్ వరకు. తెలంగాణలో మహాలక్ష్మి స్కీమ్ : సిలిండర్‌ను 500 రూపాయలకు కొనుగోలు చేసుకోవచ్చు అని ఇది మహిళా సాధికారతకు ఎంతో ఉపయోగమని, ఈ నియమాలు పాటించడం వ్యవస్థకు కూడా లాభదాయకం. కాగా మోసాలు కూడా తగ్గుతాయ నీ ,సరైన వారికి సబ్సిడీ చేరుతుంది తెలిపారు ,ఇప్పటికే చాలా మంది ఓటీపీ వాడుతున్నారు, కానీ అవగాహన పెంచుకోవాలని గ్యాస్ ఏజెన్సీలో లేదా ఆన్‌లైన్‌లో ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని ఇది పూర్తిగా ఉచితం అని తెలిపారు.